మరియు మునిసిపల్ ప్రాథమికోన్నత పాఠశాల శ్రీకాళహస్తిలో చాలా కాలంగా ఉన్న పాఠశాలలు. ఇవికాక కేవలం బాలికల కోసమే గల బాలికల ఉన్నత పాఠశాల, సంక్షేమ పాఠశాలలు కూడా ఉన్నాయి. కళాశాల విషయానికొస్తే బాలురకు, బాలికలకు ప్రత్యేకమైన జూనియర్ కళాశాలలున్నాయి.ప్రైవేటు పాఠశాలల్లో ఎంజీఎం, విశ్వభారతి, వివేకానంద, ది స్కూల్, ఆర్.సీ.పీ గురుకులం, రాజా హైస్కూల్, మొదలైనవి ప్రధానమైనవి.

బస్ స్టాండుకు సమీపంలోనున్న అయ్యలనాయుడు చెరువులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఉంది. ఇక్కడ ప్రధాన బ్యాంకులైన భారతీయ స్టేట్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఆంధ్రా బ్యాంకు, ఇండియన్ బ్యాంకు,మొదలైనవి తమ కార్యాలయాలను కలిగి ఉన్నాయి. కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు, గ్రామీణ బ్యాంకు లాంటి ప్రాంతీయ బ్యాంకులు కూడా ఉన్నాయి.

## ఆదాయ వనరులు

ఇక్కడి ప్రజల ప్రధాన ఆదాయ మార్గాలు వ్యవసాయం, వ్యాపారం మరియు పర్యాటకం. ప్రధాన పంటలు వరి, వేరుశనగ, మరియు చెరకు. వందల కొద్దీ కలంకారీ కళాకారులు కూడా ఆదాయాన్ని చేకూరుస్తున్నారు. ఇంకా చేనేత కళాకారులు కూడా చెప్పుకోదగిన సంఖ్యలోనే ఉన్నారు. వీరు ప్రధానంగా పట్టణంలోగల "సాలిపేట" అనే ప్రాంతమందు కేంద్రీకృతమై ఉన్నారు. పట్టణంలో జరిగే నిర్మాణాల పనులకు మరియు ఇతర కూలిపనులకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా ప్రజలు ఇక్కడికి వస్తారు. బీడీ కార్మికులు కూడా ఎక్కువే.

## ప్రభుత్వం

శ్రీకాళహస్తి ఒక అసెంబ్లీ నియోజక వర్గం. దీనికి ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్నది తెలుగుదేశం పార్టీకి చెందిన బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి. ఇది తిరుపతి పార్లమెంటు నియోజక

వర్గం క్రిందకు వస్తుంది. దీనికి ప్రస్తుతం ప్రాతినిథ్యం వహిస్తున్నదికాంగ్రెసు పార్టీకి చెందిన చింతా మోహన్.

## ఆచారాలు, సంస్కృతి మరియు నాగరికత

ఇక్కడి ప్రజలు ప్రధానం తెలుగు మాట్లాడుతారు. కానీ తమిళనాడుకు దగ్గరలో ఉండటం వలన చాలామంది తమిళం కూడా మాట్లాడుతారు. విద్యా రంగంలో మంచి అభివృద్ధిని సాధించడం వలన చాలామంది ఆంగ్లమును కూడా అర్థం చేసుకోగలరు. వస్త్రధారణ లో పంచె, చీరలు, లుంగీలు, ధోతీలే కాకుండా ఆధునిక వస్త్రధారణలైన ప్యాంటు, చొక్కా, చుడీదార్ వంటివి కూడా సాధారణమే.

ధూర్జటి రచించిన శ్రీకాళహస్తీశ్వర శతకం శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఈ పట్టణం యొక్క సంస్కృతిని ప్రతిబింబజేస్తుంది. కర్ణాటక సంగీత మొట్టమొదటి స్వరకర్తలలో ఒకడైన ముత్తుస్వామి దీక్షితార్ "శ్రీకాళహస్తీశ" అనే భజనల్లో ఈ ఆలయాన్ని కీర్తించాడు.

## క్రీడలు

క్రికెట్ ఇక్కడి ప్రజలు బాగా ఆడే మరియు అభిమానించే క్రీడ. అంతేకాక కొన్ని ప్రాంతీయ క్లబ్బులు టెన్నిస్ ను కూడా ప్రోత్సహిస్తున్నాయి.ఇందులో ముఖ్యమైనది 1916లో స్థాపించబడిన రిపబ్లిక్ క్లబ్. ఈ క్లబ్ 2004 లో 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఆల్ ఇండియా టెన్నిస్ టోర్నమెంటును కూడా నిర్వహించింది. ఇంకా గ్రామీణ క్రీడలైన కబడ్డీ, ఖోఖో మొదలైనవి కూడా ఒక మాదిరి ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి.

## మాధ్యమాలు

- గుడికి దక్షినాన ఒక కిలోమీటరు దూరంలో శుకబ్రహ్మాశ్రమం కలదు. దీనిని విద్యా ప్రకాశానందగిరి స్వామి స్థాపించారు.ఇక్కడ ఏర్పాటు చేసిన భక్త కన్నప్ప కంటి ఆసుపత్రి ద్వారా పేదరోగులకు ఉచితంగా కంటి వైద్యం మరియు ఆపరేషన్లు నిర్వహిస్తారు.
- గుడికి దగ్గర్లోనే కల "నందనవనం" ("లోబావి") భరధ్వాజ మహర్షి తపస్సు నాచరించిన పుణ్య స్థలం. ఈ సరస్సులో ఒక నాలుగు పలకల మండపం ఉంది.
- ఇక్కడికి కొద్ది దూరంలో ఉండే వేయి లింగాల కోన కూడా ఒక ప్రత్యేక ఆకర్షణ. ఒక కొండ ఎక్కి దిగి మరల ఒక కొండ ఎక్కితే కనిపించే ఒక చిన్న ఆలయంలో ఒకే లింగం పై చెక్కిన వేయి శివ లింగాలను (యక్షేశ్వర లింగము) సందర్శించవచ్చు. దీనికి దగ్గర్లోనే ఒక చిన్న జలపాతం కూడా ఉంటుంది. ప్రత యేటా జరిగేశివరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో ఇక్కడికి ఎక్కవగా భక్తులు సందర్శనార్థం విచ్చేస్తుంటారు. జ్ఞాన ప్రసూనాంబ ఇక్కడ దేవతలకు జ్ఞానోపదేశం చేస్తుందట.
- శ్రీకృష్ణదేవరాయల మంటపం, జలకోటి మంటపం పాలగర్ మంటపం
- తొండమనాడు ఆలయం: తొండమాను చక్రవర్తి నిర్మించిన ప్రాచీనా వేంకటేశ్వరాలయం.
- దక్షిణ కాళీమాత దేవాలయం (వేదాం) (2005 లో విగ్రహ పునస్థాపన జరిగింది).
- దుర్గాంబ కొండ. ఇక్కడ వీర శృంగార మూర్తియైన కనకదుర్గ ఉన్నది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఇక్కడ ఘనంగా జరుగుతాయి.
- సుబ్రహ్మణ్య స్వామి కొండ
- చక్రేశ్వర స్వామి ఆలయం, జెట్టిపాళెం
- శ్రీ నింబజాదేవి ఆలయం, జెట్టిపాళెం
- ద్రౌపదీ సమేత ధర్మరాజులు స్వామి గుడి
- సూర్య పుష్కరిణి మరియు చంద్ర పుష్కరిణి
- మణికర్ణిక దేవాలయం

## సినిమా హాళ్ళు;

విజయలక్ష్మి సినిమా హాలు అన్నింటికన్నా ప్రాచీనమైనది.దీనిని సుమారు 80 సంవత్సరాలకు మునుపు నిర్మించి ఉన్నారు.

- విజయలక్ష్మి
- ఆర్.ఆర్
- శ్రీరామ మహల్
- సాయిరాం
- బలరాం
- శ్రీనివాస
- రామచంద్ర

## ప్రముఖులు;

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, శాంతారాం పవార్, మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి, ప్రముఖ విద్వాంసులు పూడి వెంకటరామయ్య గారు. ప్రముఖ కళాకారులు మోహన్ భార్గవ్, గురప్ప చెట్టి(పద్మశ్రీ). ప్రముఖ నేపథ్య గాయకుడు బాలసుబ్రహ్మణ్యం ఒక సంవత్సరం పాటు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో చదవడం విశేషం.

## ప్రయాణ సౌకర్యాలు;

శ్రీకాళహస్తి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన తిరుపతికి ముప్పై ఎనిమిది కి.మీ.ల దూరంలో నెల్లూరుకు సుమారు తొంభై కిలోమీటర్ల దూరంలో ఉంది. తిరుపతి నుంచి ఇక్కడికి ప్రతి ఐదు నిమిషాలకు బస్సు సౌకర్యం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లోని దాదాపు అన్ని ముఖ్య పట్టణాల నుండి ప్రతిరోజు బస్సు సదుపాయం ఉన్నది. గూడూరు-తిరుపతి దక్షిణ రైలు మార్గంలో శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ ఉంది. గూడూరు చెప్పుకోదగ్గ జంక్షన్ కాబట్టి చాలా రైళ్ళు

